క్లుప్తంగా

మలేరియాపై అవగాహన


బ్యానర్లు ఏర్పాటు చేస్తున్న వైద్య సిబ్బంది

మంచిర్యాలటౌన్: ఈ నెల 25వ తేదీన ప్రపంచ మలేరియా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆరోగ్య కేంద్రాలకు ఆదివారం బ్యానర్లు, కరపత్రాలను పాతమంచిర్యాల అర్బన్ హెల్త్ సెంటర్‌లో విడుదల చేసి, బ్యానర్లు కట్టారు. ఈ సందర్భంగా 25వ తేదీన ప్రపంచ మలేరియా దినోత్సవ ప్రాధాన్యతను జిల్లా ఉపవైద్యాధికారి సిబ్బందికి వివరించారు. 25వ తేదీన ర్యాలీలు తీసి, దోమల నివారణ, చర్యలపై అవగాహన కల్పించాలని హెల్త్ ఎడ్యుకేటర్ అల్లాడి శ్రీనివాస్, సబ్ యూనిట్ అధికారి నాందేవ్ తెలిపారు. కార్యక్రమంలో అర్బన్ హెల్త్ సెంటర్ వైద్యుడు డాక్టర్ రమేశ్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

24, 25న దివ్యాంగులకు ఉచిత బస్ పాస్‌లు పంపిణీ

మంచిర్యాలఅర్బన్: మంచిర్యాల ఆర్టీసీ బస్‌స్టేషన్‌లో ఈ నెల 24, 25న దివ్యాంగులకు ఉచితంగా బస్‌పాస్‌లు పంపిణీ చేయనున్నట్లు మంచిర్యాల డీఎం రవీంద్రనాథ్ తెలిపారు. జిల్లా స్వచ్ఛంద సేవా సంస్థల ప్రతినిధి మధుసూదన్‌రెడ్డి ఆధ్వర్యంలో ఉచితంగా పాసులు ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. ఉదయం 10గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు బస్‌పాసుల పంపిణీ ఉంటుందన్నారు. అంగవైకల్యం 40శాతం కన్నా ఎక్కువగా, మూగా, చెవుడు, కంటి వారికి 100శాతం ఉండాలన్నారు. జిల్లాలోని దివ్యాంగులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

రంజాన్ తోఫాల పంపిణీ


తోఫా పంపిణీ చేస్తున్న రఘునాథ్

మంచిర్యాలటౌన్: రంజాన్ పండుగను పురస్కరించుకుని బీజేపీ జిల్లా అధ్యక్షుడు ముస్లిం మహిళలకు రంజాన్ తోఫాలను ఆదివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ముస్లింలకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు పట్టి వెంకటకృష్ణ, బీజేపీ పట్టణ అధ్యక్షుడు వెంకటేశ్వర్‌రావు పాల్గొన్నారు.

అంబలి పంపిణీ కేంద్రం ప్రారంభం
లక్సెట్టిపేట: మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద బీజేపీ నాయకులు రఘునాథరావు ఫౌండేషన్ ఆధ్వర్యంలో శనివారం ఉచిత అంబలి పంపిణీ కేంద్రాన్ని ప్రారంభించారు. ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో హరిగోపాల్, కిషన్, ప్రభాకర్, మధు, చంద్రమౌళి, శివశంకర్, రమేష్, గంగన్న పాల్గొన్నారు.

బీజేపీలో ఉపసర్పంచ్ చేరిక
దండేపల్లి: మండలంలోని తానిమడుగు ఉపసర్పంచ్ రాజు శనివారం బీజేపీలో చేరారు. ఈ సందర్భంగా ఆయనకు పార్టీ జిల్లా అధ్యక్షుడు రఘునాథ్ కండువా కప్పి ఆహ్వానించారు. పార్టీ మండల అధ్యక్షుడు రాజయ్య, నాయకులు పాల్గొన్నారు.

సాక్షి సినిమాలు



మంచిర్యాల
శ్రీనివాస : దసరా
వెంకటేశ్వర: రుద్రుడు
జెమిని సినిమా స్క్రీన్ 1 : కిసీకా భాయ్ కిసీకా జాన్/దసరా
జెమిని సినిమా స్క్రీన్ 2 : విరూపాక్ష/శాకుంతలం/బలగం

లక్సెట్టిపేట
మహానంద : విరూపాక్ష


జన్నారం
రాఘవేంద్ర : విరూపాక్ష

చెన్నూర్
శ్రీశ్రీనివాస : విరూపాక్ష

బెల్లంపల్లి
రామకృష్ణ : శాకుంతలం
బాలాజీ : విరూపాక్ష

సీసీసీ
దేవి : మీటర్
తిరుమల : రుద్రుడు

- మంచిర్యాలటౌన్


ముబారక్ చెప్తున్న ఎమ్మెల్యే చిన్నయ్య


బెల్లంపల్లి: ఈద్గాలో ప్రార్థనలు చేస్తున్న ముస్లింలు


కోటపల్లి: చిన్నారికి రంజాన్ శుభాకాంక్షలు

భక్తిశ్రద్ధలతో ఈద్-ఉల్-ఫితర్

- ప్రత్యేక ప్రార్థనలు చేసిన ముస్లింలు

దండేపల్లి/జన్నారం/చెన్నూర్/మందమర్రిరూరల్/భీమారం/జైపూర్/బెల్లంపల్లి/తాండూర్/నెన్నెల/కోటపల్లి/ రామకృష్ణాపూర్/మంచిర్యాలరూరల్(హాజీపూర్)/లక్సెట్టిపేట: జిల్లా వ్యాప్తంగా నెల రోజుల పాటు ఉపవాస దీక్షలు చేసిన ముస్లింలు శనివారం ఈద్గాల వద్ద ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. సంప్రదాయ దుస్తులు ధరించి, సుగంధ ద్రవ్యాలు పూసుకుని కళ్లకు సురుమ, తలకు టోపి పెట్టుకొని పిల్లలు, పెద్దలు, వృద్ధులు అందరూ ఈద్ నమాజ్‌లో పాల్గొన్నారు. మతప్రవక్త ప్రవచనాలు చేశారు. మహ్మద్ ప్రవక్త సూచించిన మార్గాన్ని ప్రతి ఒక్కరూ ఆచరించాలని, సత్య మార్గాన్ని అనుసరించాలని సూచించారు. బెల్లంపల్లి, నెన్నెలలో ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య, పలువురు మున్సిపల్ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకుడు నాతరి స్వామి వేర్వేరుగా ముస్లింలను ఆత్మీయ ఆలింగనం చేసుకుని రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. బెల్లంపల్లి బాబుక్యాంపు బస్తీలో ఉన్న ఖబరస్తాన్‌ను ముస్లింలు సందర్శించి సమాధులను దర్శించుకున్నారు. మందమర్రిలో మాజీ ఎమ్మెల్యే నల్లాల ఓదెలు ఈద్గాకు వెళ్లి మతగురువు ఆస్రా మజీద్ ఇమామ్ అజామ్‌అలీతో పాటు మత పెద్దలను ఆలింగనం చేసుకుని శుభాకాంక్షలు తెలిపారు. పండుగ సందర్భంగా ఇళ్లకు వచ్చిన అతిథులకు, స్నేహితులకు సంప్రదాయ వంటకం షీర్ కుర్మ వడ్డించి ఆత్మీయత పంచుకున్నారు. కోటపల్లిలో మాజీ ఎమ్మెల్సీ పురాణం సతీశ్‌కుమార్, లక్సెట్టిపేటలో మున్సిపల్ చైర్మన్ నల్మాసు కాంతయ్య, ఆయా చోట్ల అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు. పండుగ వేళ ముందస్తు జాగ్రత్తగా, ఈద్గాల వద్ద పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేసి శాంతిభద్రతలు పర్యవేక్షించారు. రంజాన్ పర్వదినం సందర్భంగా పల్లెల్లో సందడి వాతావరణం నెలకొంది.


దండేపల్లి: ఈద్గ వద్ద ముస్లింల ప్రార్థనలు


మందమర్రిలో ముస్లింలతో నల్లాల ఓదెలు


నెన్నెలలో మత గురువుకు శుభాకాంక్షలు


జైపూర్: ఇందారంలో...


జన్నారం: శుభాకాంక్షలు తెలుపుతున్న సర్పంచ్


తాండూర్: శుభాకాంక్షలు చెబుతున్న జెడ్పీటీసీ


రామకృష్ణాపూర్: ప్రార్థనలలో ముస్లింలు


లక్సెట్టిపేటలో...


జిల్లా కేంద్రంలో పాల్గొన్న ప్రేంసాగర్‌రావు


జిల్లా కేంద్రంలో నమాజ్ చేస్తున్న ముస్లింలు


రాపల్లిలో ఆలింగనం చేసుకుంటున్న ముస్లింలు


కోటపల్లి: శంకరాపూర్‌లో వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్సీ సతీశ్‌కుమార్


భీమారంలో రంజాన్ వేడుకల్లో ముస్లింలు


చెన్నూర్‌లోని ఈద్గా వద్ద ప్రార్థనలు

25న వార్డుల వారీగా పతాకావిష్కరణ చేయాలి

బెల్లంపల్లి: బీఆర్ఎస్ ఆవిర్భావ వేడుకల్లో భాగంగా ఈ నెల 25న మున్సిపల్ వార్డుల్లో పతాకావిష్కరణ చేయాలని బెల్లంపల్లి ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య తెలిపారు. ఏఎంసీ ఏరియాలోని క్యాంపు కార్యాలయంలో శనివారం బీఆర్ఎస్ నాయకులు, మున్సిపల్ వార్డు కౌన్సిలర్లు, అనుబంధ సంఘాల బాధ్యులతో ప్రత్యేకంగా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కె.తారక రామారావు ఆదేశాల మేరకు పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకోవాలన్నారు. ఇందులో భాగంగా ప్రతి వార్డులో పార్టీ జెండాను ఎగురవేసి వేడుకలకు శ్రీకారం చుట్టాలన్నారు. పార్టీ పతాకావిష్కరణ కార్యక్రమంలో బీఆర్ఎస్ శ్రేణులు, ప్రజా ప్రతినిధులు, కమిటీ సభ్యులు, కార్యకర్తలు కలిసి కట్టుగా పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ జక్కుల శ్వేత, వైస్ చైర్మన్ బత్తుల సుదర్శన్, కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు, ముఖ్యకార్యకర్తలు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఎమ్మెల్యే చిన్నయ్య

భూమి ఇప్పించి.. న్యాయం చేయండి

నస్పూర్: పట్టణ పరిధిలోని సీసీసీ విద్యానగర్‌కు చెందిన రొడ్డ రాజేశం అనే వ్యక్తి నా భూమి నాకు ఇప్పించి న్యాయం చేయాలని రాచర్ల రాజయ్య అనే వ్యక్తితో కలిసి శనివారం నస్పూర్ శ్రీరాంపూర్ ప్రెస్‌క్లబ్‌లో వేడుకున్నాడు. పట్టణ పరిధిలోని తీగల్ పహాడ్ శివారు సర్వే నంబరు 42/2ఆ లోని 9.27గుంటల భూమిని సర్దార్ అజిత్‌సింగ్ వద్ద కొనుగోలు చేసి 29ఏప్రిల్ 2016న తన పేరు మీద రిజిస్ట్రేషన్ చేసుకున్నట్లు తెలిపారు. కాగా కొందరు వ్యక్తులు ఆ భూమి తమదని, తనపై దౌర్జన్యానికి దిగినట్లు, భూమి కబ్జాకు యత్నించినట్లు వాపోయారు. ఈ విషయమై 2017లో సీసీసీ నస్పూర్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసానని, భూమి విషయంలో మంచిర్యాల కోర్టును సైతం సంప్రదించినట్లు ఆరోపించారు. 2022లో కోర్టు తీర్పు తనకు అనుకూలంగా వచ్చిందని ఆయన పేర్కొన్నారు. 27మార్చి 2023న ఆ భూమి వద్దకు వెళ్లగా సత్యనారాయణ, రాజిరెడ్డి, శ్రీనివాస్, రవి అనే వ్యక్తులు వచ్చి తనను చంపుతామంటూ బెదిరించారని, దళితుడైన తనను కులం పేరుతో దూషించారని పేర్కొన్నారు. ఈ విషయమై ఈ నెల 4న సీసీసీ నస్పూర్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. కాగా సదరు వ్యక్తులు భూమిలో ఎలాంటి అనుమతులు లేకుండా రెడిమేడ్ ప్రహరీ నిర్మించి, కబ్జాకు యత్నిస్తున్నారన్నారు. సంబంధిత అధికారులు స్పందించి భూమిని ఇప్పించి తనకు న్యాయం చేయాలని వేడుకున్నాడు.


మాట్లాడుతున్న రొడ్డ రాజేశం, పక్కన రాజయ్య

కొనసాగుతున్న వీవోఏల సమ్మె

చెన్నూర్: పట్టణంలో సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ వీవోఏలు చేస్తున్న సమ్మె శనివారం నాటికి ఆరో రోజుకు చేరింది. సమ్మెలో సతీశ్, రాజ్యలక్ష్మి, స్వరూప, సత్యం, సడవలి, రజిత, శంకర్, బాపు, రోశయ్య, పురుషోత్తం రమేశ్ పాల్గొన్నారు.
కోటపల్లి: ఐకేపీ వీవోఏలు చేపట్టిన నిరవధిక సమ్మెకు సీఐటీయూ జిల్లా కార్యవర్గం మద్దతు తెలిపింది. సీఐటీయూ కార్యదర్శి రవీందర్ మాట్లాడుతూ వీఓఏలను సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించడం , కనీసవేతనంగా రూ.26వేలు చెల్లించడం, ఐడీ కార్డులు మంజూరు చేసి రూ.10లక్షల సాధారణ బీమా కల్పించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మండలాధ్యక్షుడు సురేష్, కార్యదర్శి రమాదేవి, నిట్టూరి రాజన్న, శుక్రాబి, కోశాధికారి మహేశ్వరి, ఉపాధ్యక్షుడు నాగన్న, సంపత్ పాల్గొన్నారు.
దండేపల్లి: సమస్యల పరిష్కారం కోసం దండేపల్లిలో వీవోఏలు చేస్తున్న నిరవధిక దీక్షకు శనివారం పలువురు మద్దతు తెలిపారు. స్థానిక ఆర్యవైశ్య సంఘం దీక్షపరులకు మజ్జిగ ఇచ్చి మద్దతు తెలిపారు. మండలంలోని వెల్గనూర్ వీవోఏ హసీన దీక్ష శిబిరంలో ఉన్న తోటి వీవోఏలకు రంజాన్ సందర్భంగా సేమియా పంపిణీ చేశారు. వీఏవోలకు మండల మాజీ అధ్యక్షుడు రాజన్న మద్దతు తెలిపారు.
మంచిర్యాలరూరల్(హాజీపూర్): తమ డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ హాజీపూర్ మండల వీఏఓలు చేపట్టిన సమ్మె శనివారం కొనసాగింది. సమస్యలు పరిష్కరించేంత వరకు సమ్మె కొనసాగుతుందని స్పష్టం చేశారు.


కోటపల్లిలో నిరసన వ్యక్తం చేస్తున్న వీవోఏలు


చెన్నూర్‌లో సమ్మె చేస్తున్న వీవోఏలు


దండేపల్లి: దీక్షాపరులకు పాయసం పంపిణీ

పవర్‌కట్ ప్రాంతాలు



నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

మంచిర్యాలఅగ్రికల్చర్: విద్యుత్ మరమ్మతుల కారణంగా నేడు జిల్లా కేంద్రంలో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని టౌన్ 2, టౌన్ 3 ఏఈలు జాన్, నర్సయ్య ఒక ప్రకటనలో తెలిపారు. ఏసీసీ, రాజీవ్‌నగర్ సబ్‌స్టేషన్‌లలో మరమ్మతుల కారణంగా ఉదయం 7గంటల నుంచి 10గంటల వరకు సరఫరా నిలిచిపోనున్నట్లు తెలిపారు. మార్కెట్ ఏరియా, జన్మభూమినగర్, ఇక్బాల్ ఆహ్మద్‌నగర్, ఇందిరనగర్, గౌతమినగర్, ఇస్లాంపూర, హైటెక్ సిటి, సుభాష్‌రోడ్, ఎంసీసీ ఏరియా, అండాళమ్మకాలనీ, గ్రీన్‌సిటి, రాజీవ్‌నగర్, భరత్‌నగర్, దొరగారిపల్లి, మజీద్‌వాడ, సున్నంబట్టివాడ, సాయికుంట, లక్ష్మీనగర్, వికా స్‌నగర్, మారుతినగర్, రాల్లపేట్, తదితర కాలనీల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉంటుందని, వినియోగదారులు సహకరించాలని కోరారు.

పూంచ్ అమరులకు ఘన నివాళి

శ్రీరాంపూర్: జమ్ముకశ్మీర్‌లోని పూంచ్‌లో జరిగిన ఉగ్రవాద దాడిలో అమరులైన జవాన్లకు శనివారం సింగరేణి ఎస్సీ, ఎస్టీ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు నస్పూర్ కాలనీలోని కార్యాలయంలో నివాళులర్పించారు. ఈ చర్యను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. కార్యక్రమంలో అసోసియేషన్ బ్రాంచీ ఉపాధ్యక్షుడు నెలబోయిన కుమార్, అసోసియేషన్ చీఫ్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ చెన్నూరి శ్రీనివాస్, కోశాధికారి చెరిపెల్లి సురేశ్, అడ్లూరి అనిల్‌కుమార్, వేణు, పవన్ పాల్గొన్నారు.

నివాళులర్పిస్తున్న నాయకులు →



సంక్షిప్త వార్తలు

సీసీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం
కోటపల్లి: మండలంలోని జనగామ గ్రామానికి మంజూరైన సీసీ రోడ్డు నిర్మాణ పనులను ఎంపీటీసీ తిరుపతి ఆధ్వర్యంలో శనివారం ప్రారంభించారు. కార్యక్రమంలో సర్పంచ్ లక్ష్మణ్‌గౌడ్, జెడ్పీ కో ఆప్షన్ అజ్గర్, నాయకులు పాల్గొన్నారు.

సన్మానం
మందమర్రిరూరల్: దళితరత్న పురస్కార గ్రహీత సునార్కర్ రాంబాబును వైఎస్సార్‌టీపీ నాయకులు పట్టణంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో శనివారం సన్మానించారు. వైఎస్సార్‌టీపీ జిల్లా కో ఆర్డినేటర్ దుర్గం నగేష్ మాట్లాడుతూ రాంబాబు ప్రజలకు మరెన్నో సేవలు చేయాలని, ప్రభుత్వం జీవనోపాధి కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆకాంక్షించారు. వైఎస్సార్‌టీపీ యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు అజీమొద్దీన్, నాయకులు ప్రభుదేవ్, రాజేంద్రప్రసాద్, సాయికిషోర్, కవిరాజ ఉన్నారు.

ఆర్థిక సాయం
మంచిర్యాలటౌన్: పట్టణంలోని 17వ వార్డులో అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న నస్పూరి రాజు, వైద్య సుభాష్, మంగ సరోజన కుటుంబాలకు శనివారం వార్డు కౌన్సిలర్ పూదరి సునిత, మాజీ కౌన్సిలర్ పూదరి ప్రభాకర్ ఒక్కో కుటుంబానికి రూ.5వేల చొప్పున రూ. 15వేల ఆర్థిక సాయం అందించారు. కార్యక్రమంలో కాలనీవాసులు బండి గట్టయ్య, శివకుమార్, రాజ్ కుమార్, చుంచు రాజయ్య, చంద్రయ్య, దుస్సా తిరుపతి, ఆంజనేయులు, రౌతు రవి, ప్రశాంత్, కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

నేడు నూతన కమిటీ ఎన్నిక
లక్సెట్టిపేట: స్థానిక అంబేద్కర్ సంఘ భవనంలో ఈ నెల 23న అంబేద్కర్ సంఘం మండల నూతన కమిటీ ఎన్నుకోనున్నట్లు జిల్లా కార్యదర్శి శనిగారపు లింగయ్య, ఆర్గనైజింగ్ కార్యదర్శి చిప్పకుర్తి నారాయణ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. అధ్యక్షుడిగా పోటీ చేసే అభ్యర్థులు ఉదయం 10గంటలకు వారి బయోడేటాను జిల్లా నాయకులకు అందించాలని కోరారు. ఆశావహులు మండల క్రియాశీలక సభ్యత్వం తీసుకుని రశీదు పొందాలన్నారు.

పరామర్శ
జన్నారం: ఇటీవల అనుమానాస్పదంగా మృతి చెందిన చింతగూడ పీఏసీఎస్ డైరెక్టర్ సూరయ్య కుటుంబానికి పాలకవర్గం అండగా ఉంటుందని చైర్మన్ నాసాని రాజన్న, వైస్ చైర్మన్ కమ్మల విజయధర్మా పేర్కొన్నారు. సూరయ్య కుటుంబాన్ని శనివారం పరామర్శించి, కుటుంబానికి రూ.10వేలు ఆర్థిక సాయం అందజేశారు.